ఎడతెరిపి లేక.. కాలనీలు మునక

భారీ వర్షంతో జనజీవనం అస్తవ్యస్తం



దూలపల్లి- కొంపల్లి రోడ్డును బారీకేడ్లతో మూసేసిన ట్రాఫిక్ పోలీసులు


జగద్గిరిగుట్టలోని శ్రీచైతన్య స్కూల్ సమీపంలో విరిగిన చెట్టును తొలగిస్తూ..




దూలపల్లి- కొంపల్లి రోడ్డులో వరద ఉధృతిని పరిశీలిస్తున్న బీజేపీ నేత డాక్టర్ ఎస్.మల్లారెడ్డి


బాచుపల్లి ఆదిత్య గార్డెన్స్‌లో..


గుంతలమయంగా లాల్‌సాహెబ్‌గూడ - భౌరంపేట్ రోడ్డు

కుత్బుల్లాపూర్: ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షాలతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జన జీవనం అస్తవ్యస్తంగా మారింది. కుంభవృష్టిగా కురుస్తున్న వర్షంతో రోడ్లన్నీ జలమయమ య్యాయి. పలు ప్రాంతాల్లోని ఇళ్లల్లోకి వరదనీరు ప్రవేశించడంలో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. జీహెచ్ఎంసీ సహాయక మాన్‌సూన్ సిబ్బంది ఆయా ప్రాంతాల్లో చేరిన వరదనీటిని మ్యాన్‌హోళ్ల మూతలను తొలగించి పంపించే ప్రయత్నం చేశారు. అధికారులు సైతం ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తూ సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు.

జీడిమెట్ల డివిజన్‌లో..

◆ జీడిమెట్ల డివిజన్ పరిధిలోని గోదావరి హోమ్స్ సమీపంలో నాలా పనులు కొనసా...గుతున్న నేప థ్యంలో ఇళ్ల మధ్యనుండే వర్షం నీరు భారీ ఎత్తున పొంగిపొర్లతో ప్రవహిస్తుండడంతో ప్రజలు ఇబ్బం దులు పడ్డారు.. గతంలో అధికారులు, కాంట్రాక్టర్ పనులను వేగవంతం చేసినప్పటికీ కార్యరూపం దాల్చలేదు..

◆ మీనాక్షి నుంచి స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీకి వెళ్లే రోడ్డులో సైతం భారీగా వర్షం నీరు వచ్చి చేరడంతో అటు వై పుగా అల్వాల్‌కు వెళ్లే వాహనాలు వెళ్లలేక వెనుదిరిగా యి. సమీప కాలనీల ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

◆ అయోధ్య నగర్ జీడిమెట్ల పారిశ్రామిక వాడకు ఆనుకొని ఉండడంతో వర్షాకాలన్ని అదునుగా చూసుకొని పలు పరిశ్రమల యజమానులు రసాయన వ్యర్థాలను నాలాల్లోకి వదలడంతో ప్రజలు పడ్డారు. ఘాటైన రసాయన వాసనలు రావడంతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు. గతంలో అధి కారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని స్థాని కులు ఆరోపిస్తున్నారు.

గాజులరామారం డివిజన్‌లో..

◆ గాజులరామారం డివిజన్ బాలాజీ లేఅవుట్, ఓక్షిత ఎన్‌క్లేవ్ తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే వివేకా నంద్ పర్యటించి సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షించారు. ఆయన వెంట ఈఈ కృష్ణ చైతన్య, డీఈఈలు భానుచందర్, రూపాదేవి, ఏఈలు సురేందర్‌నాయక్, కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

చింతల్ డివిజన్‌లో..

◆ చింతల్ గణేష్ నగర్ సమీపంలోని షా థియేటర్ ముందు పరిచయం నీరు రోడ్డుపై చేరి నిలిచిపోవ డంతో నర్సాపూర్ రాష్ట్ర రహదారిపై ప్రయాణం చేస్తే వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

కుత్బుల్లాపూర్ డివిజన్‌లో..

◆ కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాకతీయ నగర్ మీదుగా గణేష్ నగర్ వరకు ఉన్న నాలా చుట్టుపక్కల కాలనీల ప్రజలు వర్షపు నీరు భారీగా రావడంతో ఇళ్లలో నుంచి బయటకు రాలేని పరిస్థితి ఎదురైంది. శ్రీనివాస్ నగర్ ప్రధాన రహదారులు అన్ని నీట మునిగాయి.

నిజాంపేట్ కార్పొరేషన్‌లో...

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ లోని ప్రధాన రోడ్డు వరద నీటితో జల మయం అయ్యింది.అదే విధంగా అంబీర్ చెర్వు లోకి వెళ్ళే నాల లు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.

◆ బాచుపల్లిలోని ఆదిత్య గార్డెన్స్‌లో రోడ్లన్నీ జలమయ్యం అయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్ల లోకి వరద నీరు చేరింది. తుర్కా చెరవులోకి వెళ్లే నాలా పొంగిపొర్లుతోంది. రాజీవ్‌గాంధీనగర్‌లోని పలు అపార్ట్ మెంట్ సెల్లార్‌లోకి వరద నీరు చేరింది.


దూలపల్లి వీకర్ సెక్షన్ కాలనీలోని ఓ ఇంట్లోకి ప్రవేశించిన వరదనీరు


అంగడిపేట్‌లో వరదనీటి ప్రవాహంలో ఇరుక్కున్న కారు


గాజులరామారం బాలయ్యనగర్‌లో బీటలు వారిన గది


దూలపల్లిలోని తుమార్ చెరువు అలుగు వద్ద చేపలు పడుతూ..

ప్రజలు ధైర్యంగా ఉండాలి: డీసీపీ

జీడిమెట్ల: గాజులరామారం డివిజన్‌లోని మోక్షిత్ ఎన్‌క్లేవ్ ప్రజలు ధైర్యం గా ఉండాలని బాలానగర్ డీసీపీ శ్రీనివాసరావు అన్నారు. గురువారం రాత్రి అక్కడకు చేరుకున్న ఆయన స్థానికులకు పలు సూచనలు చేశారు. అవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దన్నారు. ప్రభుత్వం తరపున మున్సిపల్, విద్యుత్, పోలీసు సిబ్బంది కాలనీవాసులకు రాత్రి వేళ సైతం అందుబాటులో ఉంటారని అన్నారు. ఏసీపీ గంగారాం, జీడిమెట్ల సీఐ పవన్ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.




ఓక్షిత్ ఎన్‌క్లేవ్‌ను ముంచెత్తిన వరద నీరు


నిండుకుండలా గాజులరామారం చింతల్ చెరువు


అలుగు పారుతున్న గాజులరామారం చింతల్ చెరువు


దుండిగల్‌లో నేలకొరిగిన చెట్టును తొలగిస్తూ..


అయోధ్యనగర్‌లో చేరిన వరదనీరు రావడంతో శుభ్రం చేస్తున్న బస్తీవాసులు

విద్యార్థులు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

టెక్ మహీంద్ర హెచ్ఆర్ జీఎం డా. జి.రవిచంద్ర



సదస్సులో మాట్లాడుతున్న కేఎల్ యూనివర్సిటీ చాన్స్‌లర్ కోనేరు సత్యనారాయణ

దుండిగల్: విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు క్రమశిక్షణతో కష్టపడి, ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎద గాలని టెక్ మహీంద్ర హెచ్ఆర్ జీఎం డా.జి.రవి చంద్ర అన్నారు. బౌరంపేటలోని కేఎల్ యూనివ ర్సిటీ బాచుపల్లి క్యాంపస్‌లో గురువారం ఓరియం టేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి రవిచంద్ర ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిం చారు. విద్యార్థులు సరైన కళాశాలను ఎంచుకున్నార ని, నాలుగేళ్లు కష్టపడి చదివితే నలభై ఏళ్లు సుఖపడొ చ్చన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు ఈ కళాశాల పునాది లాంటిదన్నారు.

◆ అనంతరం టీసీఎస్ జనరల్ మేనేజర్ శ్రీకాంత్ సూరంపుడి, టీసీఎస్ రీజినల్ హెడ్ రిచర్డ్ కింగ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, భవిష్యత్ పరిశోధనలపై విద్యార్థులు దృ ష్టి సారించాలన్నారు. ఇంజినీరింగ్ విద్య ద్వారా సాధించాల్సిన లక్ష్యాలు, ఉన్నత అవకాశాల గురిం చి వివరించారు. సృజనాత్మక ఆలోచనలు, నైపు ణ్యం ఉన్న విద్యార్థులకు అత్యుత్తమ అవకాశాలు ఎప్పుడూ ఉంటాయాని స్పష్టం చేశారు.

◆ ఈ సందర్భంగా కేఎల్ యూనివర్సిటీ చాన్స్‌లర్ కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థుల ఆలోచనలు, సామాజిక అవసరాలకు అనుగుణంగా నూతన, సమగ్రమైన విద్యను అందిస్తున్నామ న్నారు. పారిశ్రామిక అవసరాలకు తగిన విధంగా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. తమ కళాశాల విద్యార్థులు ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్నారని తెలిపారు.

◆ కార్యక్రమంలో కేఎల్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ పార్థసారధి వర్మ, హైదరాబాద్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కోటేశ్వరరావు, కేఎల్ యూనివర్సిటీ డీన్స్ డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ హరికి రణ్, క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ రామకృష్ణ, అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీనివాసరావు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.


ఓరియెంటేషన్ డేకు హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులు

రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోండి

దుండిగల్: ఇటీవల కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం ఆయన పర్యటించారు. వర్షాలకు రోడ్లపై నీరు నిల్వ ఉండ కుండా త్వరతగితిన నీటిని తొలగించాలని ఆదేశిం చారు. అదే విధంగా ఈదురు గాలులకు పడిపో యిన చెట్లను తొలగించారు.

◆ మున్సిపల్ కార్యాలయంలో 'మాన్ సూన్' హెల్ప్ డెస్క్, కాల్ సెంటర్ (9542715377 - టోల్ ఫ్రీ నెం బర్ 14420)ను ఏర్పాటు చేశారు. రెవెన్యూ వార్డుకు ఒక డిజాస్టర్ మేనేజ్‌మెంట్ టీమ్‌ను ఏర్పాటు చేశారు. కాల్ సెంటర్ 24 గంటలు పని చేస్తుందని సత్యనారాయణ తెలిపారు.

విద్యుత్ అధికారుల వివరాలు

కుత్బుల్లాపూర్: వర్షాలు కురుస్తున్న ప్రస్తుత తరుణం లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కొంపల్లి సెక్షన్ విద్యుత్ ఏఈ వినాయక్ రాథోడ్ ఓ ప్రకటనలో తెలియ జేశారు. ఏదైనా ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచి పోయినట్లయితే వెంటనే ఆయా ఏరియాల సిబ్బం ది కాల్ చేస్తే సమస్యను పరిష్కరిస్తారన్నారు.

ఏరియాల వారీగా విద్యుత్ లైన్‌మెన్ల వివరాలు..

◆ దూలపల్లి, ఐడీఏ-2, కేకే సొసైటీ, స్టీల్ సిటీ - రాజ్‌కుమార్ (8499889327)

◆ దూలపల్లి ఏజీఎల్, గంగా ఎస్టేట్స్, అశోక డ్వెల్, కార్తీకవనం, ప్రశాంతనగర్, సాయిహోమ్స్, ఎస్సీ కాలనీ, దూలపల్లి ఐడీఏ-1, 2, సస్‌యుగ లేక్, దూలపల్లి 120 గజాలు, అయ్యప్ప కాలనీ - కిషోర్‌కుమార్ (7901679107 / 9963578014)

◆ కొంపల్లి హెచ్‌పీ, ధోలారీధనీ రోడ్డు, ఏఎంఆర్ రోడ్డు,సెంట్రల్ పార్క్, జయబేరి కాలనీ, ఎన్‌సీఎల్, కొంపల్లి, కేవీఆర్ గార్డెన్‌రోడ్డు, సిటీ ప్లానెట్, నాగా ర్జున హోమ్స్, పోచమ్మగడ్డ, అశ్వినికాలనీ, దేవేందర్ కాలనీ, విటీస్ విల్లాస్ హార్లిక్స్ ఫ్యాక్టరీ గల్లీ, లంబాడి బస్తీ, ప్రజయ్ అపార్ట్‌మెంట్స్, మోడీ బిల్డర్స్, హైవిజ న్, జయభేరి, ఉమామహేశ్వర కాలనీ - రామకృష్ణ (9182662966 / 9396204197)

◆ పేట్‌బషీరాబాద్, అంగడిపేట్, మీనాక్షి ఎస్టేట్స్, స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీ, గంగా ఎన్‌క్లేవ్, రామరాజునగర్, కాంటన్ పార్క్ - అనీల్ (8121686393)

◆ వెంకటేశ్వరకాలనీ, జీడిమెట్ల లిటిల్ లిల్లీస్కూల్, వెన్నెలగడ్డ, వసుద అపార్ట్‌మెంట్స్, జేకే నగర్, గాయత్రినగర్, గోదావరి హోమ్స్, దుర్గా ఎస్టేట్స్, జయరామ్‌నగర్, శ్రీకృష్ణనగర్, శ్రీగణేష్ కాలనీ, రుక్మిణి ఎస్టేట్స్, భజరంగ్ హిల్స్ - చిలుకయ్య (9951873462)

అన్నదానం

జగద్గిరిగుట్ట: డివిజన్ పరిధిలోని అంజయ్యనగర్‌లో ఉన్న కట్టమైసమ్మ ఆలయంలో గురువారం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ జగన్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.



ఘనంగా రెయిన్ డే సెలబ్రేషన్స్

కుత్బుల్లాపూర్: చింతల్ వెంకటేశ్వరనగర్‌లోని సత్‌జ్ఞాన్ స్కూల్‌లో గురువారం రెయిన్ డే సెలబ్రే షన్స్ నిర్వహించారు. వినూత్న తరహాలో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులు రైన్ కోట్లు ధరించి, గొడుగులతో వర్షంలో కేరింతలు కొట్టారు. ఈ సంద ర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లయన్ చింతల మల్లేశం మాట్లాడుతూ... వర్షం మానవ మనుగడ కు.. సృష్టిలోని ప్రతి జీవికి అతి ముఖ్యమైన భూమి కను పోషిస్తుందన్నారు. వర్షపు నీటిని భూమిలోకి హార్వెస్ట్‌తో భూగర్భ జలాలను పరిరక్షించవచ్చ న్నారు. సీజనల్ వ్యాధుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.


వర్షంలో కేరింతలు కొడుతున్న సత్‌జ్ఞాన్ స్కూల్ విద్యార్థులు

గాజులరామారం ఉప కమిషనర్‌గా మల్లయ్య



కుత్బుల్లాపూర్: గాజులరామారం ఉప కమిషన ర్‌గా మల్లయ్య (మల్లారెడ్డి) బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ప్రశాంతి జూబ్లీ హిల్స్ సర్కిల్‌కు బదిలీ కావడంతో ఆమె స్థానంలో మల్లయ్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల సహకారంతో ప్రజాప్రతినిధుల సూచన మేరకు ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి మౌలిక వసతులు కల్పిస్తూ ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.

◆ గాజులరామారం, జగద్గిరిగుట్ట, చింతల్, సూరారం డివిజన్లకు సంబం ధించిన ముఖ్య అధికారులతో ప్రత్యేక సమావేశం అయి రాబోయే రోజుల్లో ఆయా డివిజన్ల వారీగా పర్యటన వివరాలను వెల్లడించారు. క్షేత్రస్థాయిలో పనుల వివరాలను తెలుసుకుంటూ... ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని తెలిపారు.

◆ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మాన్‌సూన్ సిబ్బందిని అప్రమత్తంగా ఉం చామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసు కుంటున్నామని తెలిపారు. ప్రజలు ఇంటి పన్నులను సక్రమంగా చెల్లించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.

కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

కుత్బుల్లాపూర్: కార్మికుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే, వసుధ ఫార్మా ప్రైవేట్‌లిమిటెడ్ యూనియన్ అధ్యక్షుడు వివేకానంద్ అన్నారు. గురువారం వసుధ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ కార్మికుల నూతన వేతనం ఒప్పం దం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ.. కార్మికులకు న్యాయబద్ధమైన వేతన ఒప్పం దం కుదిర్చానన్నారు. ఒక్కో కార్మికుడికి రూ.10వేల జీతం పెంపుదలతో పాటు ఇతర సదుపాయాలు కల్పించేందుకు యాజమాన్యం అంగీకరించింద న్నారు. కార్మికుల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తు వారి హక్కుల సాధనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డైరెక్టర్ శ్రీహరి వర్మ, సీహెచ్ఆర్ రామలింగేశ్వర శర్మ, ఆఫీస్ ఇన్‌చార్జ్ సం జయ్ కుమార్, హెచ్ఆర్ సుబ్బారావు, అడ్మిన్ నరసింహమూర్తి రాజు, యూనియన్ అడ్వైజర్ ఉమామహేశ్వర రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కె. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అవినీతి బయటపడుతుందనే

భయంతోనే అరెస్టులు

• మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్



కుత్బుల్లాపూర్: రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమం త్రి కిషన్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు బాటసింగారం వెళ్లకుండా గురువారం పోలీసులు బీజేపీ నాయకు లను అడ్డుకున్నారు. గురువారం తెల్లవారుజాము నుంచే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నాయకు లను అరెస్ట్ చేసి సూరారం, జగద్గిరిగుట్ట, బాచుప ల్లి, జీడిమెట్ల, దుండిగల్ పోలీస్‌స్టేషన్‌లకు తరలిం చారు. మరికొంత మంది నేతలను గృహ నిర్బంధం చేశారు. కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశై లంగౌడ్‌ను ఆయన నివాసం వద్ద జీడిమెట్ల ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీసులు అరెస్ట్ చేసే ప్రయత్నం చేశారు. వారి కళ్లుగప్పి ఆయన నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి చేరుకున్నారు.

◆ ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ.. బీఆ ర్ఎస్ సర్కారు అవినీతి, డొల్లతనం ఎక్కడ బయట పడుతుందోననే భయంతోనే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ను పరిశీలించడానికి వెళ్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ని అరెస్ట్ చేశారని మండిపడ్డారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలను అక్రమ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్రం రాష్ట్రానికి లక్షన్నర ఇళ్లను మంజూరు చేసిందన్నారు. దానికి సంబంధిం చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించిం దని ఆరోపించారు.

◆ నిర్మించిన అరకొరా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు శిథి లావస్థకు చేరుకుంటున్నాయని అన్నారు. పోలీ సులు బీఆర్ఎస్ పార్టీ ఏజెం ట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గులాబీ కండు వాలు వేసుకోవడం ఒకటే తక్కువైందని ఎద్దేవా చేశారు. సొంత ఇల్లు లేని ప్రతి పేద వాడికి ఇల్లు ఇచ్చేంత వరకు తమ పోరాటం కొనసా గుతుందని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని చెప్పి మోసం చేస్తున్న కేసీఆర్ సర్కార్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. అక్రమం గా అరెస్టు చేసిన తమ పార్టీ నాయకులు, కార్యక ర్తలు తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.


షాపూర్‌నగర్‌లో శ్రీశైలంగౌడ్ ఇంటి వద్ద గస్తీ కాస్తున్న పోలీసులు